ప్రొటోకాల్ లేని వాళ్లు ప్రారంభిస్తారా

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కొమురవెల్లి, ఆగస్టు 17 : బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేండ్లలో హుందాగా ప్రవర్తించామని, ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడంతో అధికార పార్టీ నాయకులు అక్రమాలకు తెర లేపారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గీస భిక్షపతి, మాజీ జడ్పీటీసీ సీలువేరు సిద్ధప్ప ఆరోపించారు. మండలంలోని రాంగసాగర్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గొల్లలకు కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ.12లక్షలు విడుదల చేశారని తెలిపారు. పూర్తయిన యాదవ సంఘం కమ్యూనిటీ భవనాన్ని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రారంభిస్తే బీఆర్ఎస్‌కు ఎక్కడ పేరు వస్తుందో అని అధికార పార్టీకి చెందిన కాంగ్రెస్ నాయకులు, బీజేపీ, సీపీఎం నాయకులు ప్రొటోకాల్ లేని వారు ప్రారంభించడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఎవరినీ కించపరిచలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఎలాంటి ప్రొటోకాల్ లేని నాయకులు అధికారం చెలాయిస్తున్నారని విమర్శించారు.అధికారంలో ఉన్నామని ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్న అధికార పార్టీ నాయకులతో పాటు వారు చెబితే వినే అధికారుల కోసం కొమురవెల్లి మల్లన్నకు ఎంతో ఇష్టమైన బండారి (పసుపు) రంగు కలర్ బుక్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆ బుక్‌లో అందరి వివరాలు నోట్ చేసి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక వారి భరతం పడుతామని హెచ్చరించారు.

హరీశ్ రావు క్యాంపు కార్యాలయంపై దాడి చేయడం సిగ్గు చేటు

తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే కాంపు కార్యాలయం అర్ధరాత్రి కాంగ్రెస్ నాయకులు దాడిచేయడం సిగ్గుచేటన్నారు. పదేండ్ల కాలంలో మేము ప్రతిపక్షాలపైన ఎప్పుడైనా దాడి చేశామా అని ప్రశ్నించారు. అప్పట్లో ప్రతిపక్షాలపై కక్ష కడితే నేడు మీ పార్టీ ఉండేదా అన్నారు. ఇప్పటికైనా పాలనపైన దృష్టి సారించాలని లేనిపక్షంలో మిమ్మల్ని గ్రామాల్లో తిరుగనివ్వమని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కాయిత రాజేందర్‌రెడ్డి, రాంసాగర్ మాజీ సర్పంచ్ అక్కెనపల్లి నరేందర్‌రెడ్డి, కొమురవెల్లి మాజీ ఉపసర్పంచ్ కొండ శ్రీధర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తలారి కిషన్, బుడిగె గురువయ్యగౌడ్, గొల్లపల్లి కిష్టయ్య, ముత్యం నర్సింహులు, ఏర్పుల మహేశ్, మకిలి కనకయ్య, పచ్చిమండ్ల వెంకటేశ్‌గౌడ్, నాగమల్ల సత్యనారాయణ, బూర్గు వెంకటేశం, బుడిగె రమేశ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

దాడుల సంస్కృతి మంచి పద్ధతి కాదు

సిద్దిపేట, ఆగస్టు 17 : సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై అర్ధరాత్రి కాంగ్రెస్ నాయకులు దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఈ చర్యను సీపీఎం జిల్లా కమిటీ పక్షాన ఖండిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం సీపీఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిద్దిపేటలో ప్రభుత్వ కార్యక్రమాల పేర ఫ్లెక్సీలు అశాంతి కలిగించే ప్రయత్నం చేయడం సరైనది కాదన్నారు. ఎవరు అధికారంలో ఉన్నా ప్రజల సమస్యలు పరిష్కరించి వారి అభివృద్ధికి కృషి చేయలన్నారు. కార్యక్రమంలో నాయకులు గోపాల స్వామి, శశిధర్, యాదవరెడ్డి, చోప్పరి రవికుమార్, శిరీశ, సంజీవ్,అభిషేక్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి

సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలి

కొండపాక :సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్

కొండపాక(కుకునూరుపల్లి), ఆగస్టు 17 : పాలన చేతగాని రేవంత్‌రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని కొండపాక బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్ అన్నారు. శనివారం కొండపాక మండలంలోని దుద్దెడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తానని ప్రగల్భాలు పలికిన సీఎం రేవంత్ రెడ్డి ముందుగా రాజీనామా చేయాలన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అందరికి రుణమాఫీ చేయాలని లేని పక్షంలో అధికార పార్టీ నాయకులను అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చిక్కుడు భాను, పల్లె బాబు, ఎండీ.ముగ్దుమ్, నేతి గణేశ్, గాదగోని రాకేశ్ గౌడ్, మెరుగు శివ, కె.శ్యామ్, సంతోష్ తదితరులు ఉన్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

కోహెడ, ఆగస్టు 17 : మండలంలోని చెంచల్‌చెర్వుపల్లిలో శనివారం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. రైతులకు రూ.2లక్షల పంట రుణమాఫీ చేస్తానని మోసం చేశాడని రుణమాఫీ కాని రైతులు ధర్నా చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భీంరెడ్డి రాజిరెడ్డి, ఆవుల మహేందర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

కోహెడ : సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న రైతులు

గిరిజన రైతులకు అవగాహన సదస్సు

అక్కన్నపేట, ఆగస్టు 17 : గిరిజన రైతులకు భూమిలో నీటి నిల్వలు, తేమ, భూసారం కాపాడుకొనే పద్ధతులపై అవగాహన కల్పించారు. లోడీ సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మానోస్-యూనిదాస్ వారి సహకారంతో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బాలశౌరి, మండల ఫీల్డ్ కోఆర్డినేటర్ కోడం సత్యనారాయణ మాట్లాడుతూ.. లోడి డైరెక్టర్ ఫాదర్ ఇన్నారెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గిరిజన తండాల్లో క్షేత్ర వ్యవసాయ సాగుకు సంబంధించిన కార్యలాపాలపై రైతులకు శిక్షణ, అవగాహన కల్పిస్తున్నామన్నారు. రసాయన ఎరువుల వాడకం అధికంతో భూసారం అంతరించిపోతుందన్నారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేపడితే భూసారం పెరిగి పంటల దిగుబడి కూడా అధికంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సిబ్బంది కనకం రవిందర్, భూక్య బిచ్చ, మూడవత్ తిరుమల, పిల్లి రమేశ్, గిరిజనులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న మండల కోఆర్డినేటర్ సత్యనారాయణ

జిల్లాస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

అక్కన్నపేట, ఆగస్టు 17: మండలంలోని మల్లంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యాశాఖ, వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించినట్లు మండల ఎంఎన్‌వో గుగులోతు రంగా తెలిపారు. మండల స్థాయిలోని విజేత విద్యార్థులు ఈ నెల 20న సిద్దిపేటలో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. విజేతలను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, రవీందర్, రవి, కాల్‌రాం, శంకర్‌నాయక్, జంగపల్లి వెంకటనర్సయ్య, ఓం ప్రకాశ్, పంతులు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

భగ్గుమన్న బీఆర్ఎస్

- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కార్యాలయంపై దాడికి నిరసనగా నాయకుల ఆగ్రహ జ్వాలలు
- సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మల దహనం
- ఆందోళన చేపట్టిన నాయకులు

కొండపాక : నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దుబ్బాక : సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గజ్వేల్: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

హుస్నాబాద్: ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు

గజ్వేల్, ఆగస్టు 17 : రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గుండాలను ప్రోత్సహిస్తున్నదని, ప్రశ్నిస్తే దాడులు చేయించడం దుర్మార్గపు ఆలోచన, చేయని దానిపై ప్రశ్నిస్తే జీర్ణించుకోలేక సిద్దిపేటలో మాజీమంత్రి హరీశ్‌రావు ఇంటిపై దాడులకు పాల్పడడం సిగ్గుచేటని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. హరీశ్‌రావు ఇంటిపై కొంతమంది తాగి కాంగ్రెస్ గుండాలు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. తాగుబోతులు అర్ధరాత్రి దాడులు చేయడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రోత్సహిస్తున్నదని అన్నారు. కేసీఆర్, హరీశ్‌రావు నాయకత్వంలో 40ఏండ్లలో సిద్దిపేటలో ఎక్కడ ఎలాంటి ఘటనలు చోటుచేసుకోలేదన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జకియోద్దీన్, మండల పార్టీ అధ్యక్షుడు బెండే మధు, మాజీ జడ్పీటీసీ మల్లేశం, కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో..

దుబ్బాక, ఆగస్టు 17 : రాజకీయ కక్ష సాధింపుతోనే కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్దిపేటలో మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు కార్యాలయంపై దాడికి పాల్పడ్డారని బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి మండిపడ్డారు. సిద్దిపేటలో ఎమ్మెల్యే హరీశ్‌రావు కార్యాలయంపై కాంగ్రెస్ నాయకుల దాడిని నిరసిస్తూ.. శనివారం దుబ్బాకలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. బస్టాండు వద్ద సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి, వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయంగా ఎదుర్కోలేక బీఆర్ఎస్ నాయకులపై , కార్యాలయాలపై దాడులు చేయిస్తున్నాడని విమర్శించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో శాంతియుతమైన పాలన అందిస్తే... ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 8 నెలల్లో ఎన్నో దాడులకు పాల్పడిందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు ఆస స్వామి, శ్రీనివాస్, కనకయ్య, యాదగిరి, నాయకులు భూంరెడ్డి, రామస్వామి,సంజీవ్‌రెడ్డి, రాజు, కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

దాడి హేయమైన చర్య

బెజ్జంకి, ఆగస్టు 17 : సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ నాయకుల దాడి హేయమైన చర్య అని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంతో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతోపాటు, రాష్ట్రాభివృద్ధికి తీవ్రంగా కృషి చేసిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడిచేయడం అంటే కాంగ్రెస్ పార్టీకి కాలం చెల్లినట్లే అన్నారు. కేబినెట్ సమావేశంలో రైతు రుణమాఫీకి రూ.31 వేల కోట్లు ఇస్తామని బడ్జెట్‌లో రూ.26 వేల కోట్లు కేటాయించడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల రుణమాఫీ చేయకుండా దృష్టి మళ్లించేందుకు కాంగ్రెస్ నాయకులు ప్రయత్నిస్తున్నరన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు త్వరలో తగిన బుద్ధి చెబుతారన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తే రాజీనామ చేస్తాని ప్రకటించారని, కాంగ్రెస్ నాయకులు దాన్ని వక్రీకరించి ప్రజలు తప్పిదోవ పట్టించేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. హరీశ్‌రావు క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడి కాంగ్రెస్ పాలనకు సిగ్గు చేటని పార్టీ నాయకుడు కనగండ్ల తిరుపతి ప్రకటనలో తెలిపారు. అభివృద్ధిని కాంక్షించే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దాడి సంఘటను ఖండిస్తున్న తెలిపారు.

కఠిన చర్యలు తీసుకోవాలి

కొండపాక(కుకునూరుపల్లి), ఆగస్టు 17 : మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై అర్ధరాత్రి దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు అంబటి బాలచందర్ డిమాండ్ చేశారు. శనివారం కొండపాకలో దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నామని కాంగ్రెస్ నాయకులు ఇష్టం వచ్చినట్లుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బుద్ధి రాములు, బైరోజు నర్సింహులుచారి, పాశం నర్సింహులు, రేపాక యాదగిరి, చెన్న రమేశ్, తదితరులు ఉన్నారు.

నల్లబ్యాడ్జీలు ధరించి ధర్నా

హుస్నాబాద్, ఆగస్టు 17: అధికారంలో ఉన్నామని కాంగ్రెస్ నాయకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. బీఆర్ఎస్ కార్యాలయాలపై దాడులు చేస్తూ ఫ్లెక్సీలను చించేసి భయభ్రాంతులకు గురిచేస్తామనుకుంటే అది కాంగ్రెస్ నాయకుల తెలివి తక్కువతనమేనని అన్నారు. మరోసారి బీఆర్ఎస్ పార్టీ జోలికి వస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి చేసి ఫ్లెక్సీలు, కార్యాలయాన్ని ధ్వంసం చేసిన ఘటనకు వ్యతిరేకంగా శనివారం హుస్నాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, మున్సిపల్ మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య మాట్లాడుతూ.. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఇప్పటికీ ఆయన చేసిన వాగ్దానానికి సిద్ధంగా ఉన్నారని, ఆగస్టు 15వరకు రుణమాఫీ చేస్తామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి మాట తప్పారని, కొద్ది మంది రైతులకే రుణమాఫీ చేసి అన్నీ చేశామని చెప్పడం సిగ్గుచేటన్నారు. సీఎం ఇచ్చిన హామీని నెరవేర్చకుండా మాజీ మంత్రి హరీశ్‌రావును రాజీనామా చేయమనడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. బీఆర్ఎస్ నాయకుల జోలికొచ్చినా, కార్యాలయాలపై దౌర్జనం చేసినా ప్రజలతో కలిసి ఉద్యమాలను లేవదీస్తామని హెచ్చరించారు. దాడి చేసిన వారిని గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశా రు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు గోవిందు రవి, బొజ్జ హరీశ్, గూల్ల రాజు, డాక్టర్ కె రవి, బోజు రవీందర్, వాల నవీన్, ప్రభాకర్‌రెడ్డి, నమిలికొండ రాజయ్య, బండి రమణారెడ్డి, చిరంజీవి, సతీశ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన

మర్కూక్, ఆగస్టు 17 : మండల పరిధిలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. శనివారం షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు తదితర అంశాలపై షీ టీమ్ బృందం సభ్యుడు శ్రీరాములు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, మాటలు నమ్మరాదని తెలిపారు. సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిదన్నారు. మహిళల భద్రత మా బాధ్యత విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య

చిన్నకోడూర్, ఆగస్టు 17 : ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని ఇబ్రహీంనగర్‌లో శనివారం జరిగింది. గ్రామంలో నివసిస్తున్న పంతం రజినీకాంత్ (30) పెళ్లి సంబంధాలు కుదరడం లేదని మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నాడని, బంధువులు, గ్రామస్తులు తెలిపారు. శుక్రవారం సాయంత్రం పొలం దగ్గర ఉన్న చెట్టుకు ఉరేసుకొన్నాడు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై బాలకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నేడు పద్మశాలి సంఘం ఎన్నికలు

సిద్దిపేట టౌన్, ఆగస్టు 17 : రాష్ట్ర పద్మశాలి సంఘానికి అధ్యక్ష ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో ఆదివారం జరగనున్నాయని సిద్దిపేట సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కస్తూరి సతీశ్, ప్రచార కార్యదర్శి ముదిగొండ శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రం సిద్దిపేటలో శనివారం వారు మాట్లాడుతూ.. పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్ష పోటీలో సిద్దిపేట బిడ్డ బూర మల్లేశం బరిలో ఉన్నారన్నారు. అందులో భాగంగా జిల్లా కేంద్రం సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక, మార్కండేయ ఆలయల్లో బ్యాలెట్ విధానం ద్వారా ఎన్నికలు జరుగుతాయన్నారు. పద్మశాలీలందరూ విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

ధూళిమిట్ట తహసీల్దార్‌గా మధుసూదన్

మద్దూరు (ధూళిమిట్ట), ఆగస్టు17 : ధూళిమిట్ట తహసీల్దార్‌గా మదుసూధన్ శనివారం బాధ్యతలు చేపట్టారు. కరీంనగర్ జిల్లాలో డీఏవోగా పనిచేసిన మధుసూదన్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. మండల ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది ప్రత్యేకంగా ఆయనను కలిసి అభినందించారు.

సిద్దిపేట : నిరసన ర్యాలీలో పాల్గొన్న వైద్యులు

చేర్యాల: నిరసన ర్యాలీలో మాట్లాడుతున్న ప్రభుత్వ వైద్యుడు శ్రీనివాస్

పెల్లుబికిన నిరసనలు

కోల్‌కతాలోని ఆర్జికార్ మెడికల్ కాలేజీలో ట్రైనీ డాక్టర్‌పై లైంగిక దాడి చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రైవేట్ వైద్యులు, జూనియర్ డాక్టర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లాలోని దవాఖానల్లో ఓపీ సేవలను బంద్ చేసి నిరసన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా ప్రైవేట్ దవాఖానల వైద్యులు, జూనియర్ డాక్టర్లు తమ విధులను బహిష్కరించి రోడెక్కారు. - న్యూస్ నెట్‌వర్క్, సిద్దిపేట జిల్లా, ఆగస్టు 17

దుబ్బాక: నిరసన తెలుపుతున్న వైద్యులు, సిబ్బంది

గజ్వేల్: ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు

ములుగు: నిరసన తెలుపుతున్న ఆర్వీఎం మెడికల్ కళాశాల వైద్యులు

ఇద్దరు పిల్లలతో కలిసి తల్లి ఆత్మహత్య

మృతులు భానుప్రియ, పిల్లలు ఆనంద్, దీక్షిత్

ములుగు, ఆగస్టు 17 : వివాహిత ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రం ములుగులో శనివారం చోటుచేసుకున్నది. ఎస్సై విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... ములుగుకు చెందిన మర్కంటి స్వామికి భార్య భానుప్రియతో శుక్రవారం రాత్రి ఘర్షణ జరిగింది. దీంతో మనస్తాపానికి గురైన భానుప్రియ (28) తన ఇద్దరు పిల్లలు ఆనంద్ (5), దీక్ష (4)తో కలిసి శనివారం తెల్లవారుజామున ఇంటి నుంచి వెళ్లిపోయింది. భర్త స్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా వారు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా శామీర్‌పేట్ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు నిర్ధారించినట్లు ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు. ఆత్మహత్యకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

ప్రత్యేక ఓటరు నమోదు పకడ్బందీగా నిర్వహించాలి

సిద్దిపేట కలెక్టరేట్, ఆగస్టు 17 : ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సుదర్శన్‌రెడ్డి శనివారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓటరు జాబితా సవరణపై జిల్లా ఎన్నికల అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ వీసీలో కలెక్టర్ కార్యాలయం నుంచి సిద్దిపేట కలెక్టర్ మను చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలక్షన్ సీఈవో మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్‌లో భాగంగా బూత్ స్థాయి అధికారుల ద్వారా ఈ నెల 20 నుంచి ఇంటింటా ఓటరు జాబితా పరిశీలించాలన్నారు. ఏటా జనవరి, ఏప్రిల్, జూలై, అక్టోబర్ ఒకటో తేదీల్లో కొత్త ఓటర్లు నమోదు చేపడుతున్నట్లు వివరించారు. యువ ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వీసీ లో అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ ఆర్డీవోలు సదానందం, బన్సీలాల్, రామ్మూర్తి కలెక్టరేట్ ఏవో రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ మను చౌదరి

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న నోడల్ అధికారి వరదరాజు

మద్దూరు (ధూళిమిట్ట), ఆగస్టు 17: మండల పరిధిలోని రేబర్తి ఉన్నత పాఠశాలలో 'వారధి ఫౌండేషన్' ఆధ్వర్యంలో శనివారం మండలంలోని హైస్కూల్ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నోడల్ అధికారి వరదరాజు, ఉపాధ్యాయులు చంద్రభాను, శిరీషా, సంపత్, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహులు, మల్లేశం, చంద్రారెడ్డి, రఫత్, రఘుపతిరెడ్డి, చంద్రయ్య, అంజయ్య, లక్ష్మి, నర్సయ్య, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

చేర్యాల, ఆగస్టు 17 : విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను చేరకోవడం ఎంతో సులభమని జిల్లా ట్రెజరీ అధికారి నాగపురి బాలరాజు అన్నారు. మండలంలోని నాగపురి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం ఆయన డీటీవో సందర్శించారు. అనంతరం హెచ్‌ఎం ఎలికట్టె అయిలయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను డీటీవోను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయు కృష్ణమూర్తి, పద్మ, నిరుపమ, విజయకుమార్, మనోజ్‌కుమార్, ప్రకాశ్‌రెడ్డి, మాధవి, యాదగిరి, స్వర్ణకుమార్, రాజేశ్వరి, కనకలింగం, శ్రీధర్, పహీమ్‌సుల్తానా, ఎండీ ఉమర్, స్వామి, మంజుల తదితరులు పాల్గొన్నారు.



నాగపురిలో డీటీవో బాలరాజును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

హిందూ సంఘాల ఐక్యవేదిక బంద్ సంపూర్ణం

హుస్నాబాద్, ఆగస్టు 17: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అరాచకాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ హిందూ సంఘాల ఐక్యవేదిక ఇచ్చిన పిలుపు మేరకు హుస్నాబాద్‌లో శనివారం బంద్ సంపూర్ణంగా జరిగింది. ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పట్టణంలోని దుకాణ యజమానులు, వ్యాపార, వాణిజ్యం సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు పట్టణంలో భారీ ర్యాలీలు నిర్వహించి బంగ్లాదేశ్‌లో హిందువుల రక్షణకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశాయి. బంద్‌కు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, వీహెచ్‌పీ ఇన్‌చార్జి గౌరిశెట్టి ప్రకాశ్, పలు సంఘాల నాయకులు దొడ్డి శ్రీనివాస్, చిట్టి గోపాల్‌రెడ్డి, కల్లెపల్లి పరశురాం, వెంకటేశ్, దేవేందర్‌రెడ్డి, శంకర్‌బాబు, మహేందర్‌రెడ్డి, ల క్ష్మణ్, సంపత్‌నాయక్, రాంప్రసాద్, ఆషాడం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచడం ఏమనగా, శ్రీ బొంగురం నాగరాజు శరభానందం, నివాసం: లక్ష్మీదేవిపల్లిగారు 1. శ్రీ రాపెల్లి భరత్ మరియు 2. శ్రీ ముస్కూరి నవీన్ కుమార్‌గార్ల వద్ద వారికి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 12554/2023, సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, సిద్దిపేట (అర్బన్) ద్వారా సంక్రమించిన సిద్దిపేట పట్టణం మరియు జిల్లా (పాత గ్రామ పంచాయతీ) ప్రశాంత్ నగర్‌లోగల సర్వే నెం. 1793లో గల ప్లాట్ నెం. 41లో నిర్మించుచున్న గృహం దీని విస్తీర్ణం 150-00 చ.గ.లు గల ఆస్తిని ఖరీదు చేయుటకు విక్రయ ఒప్పందం కుదుర్చుకుని అట్టి ఆస్తి ఖరీదు చేయుటకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ నందు లోన్ మంజూరి కొరకు దరఖాస్తు చేసుకున్నారు. కానీ, 1. శ్రీ రాపెల్లి భరత్ మరియు 2. శ్రీ ముస్కూరి నవీన్‌గార్లు సదరు ఆస్తి యొక్క ఒరిజినల్ లింక్ రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. **9123/2006,** సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, సిద్దిపేటలో రిజిస్టర్ కాబడినది పోయినట్లు తెలిపినారు. కావున, పై ఆస్తిపైగానీ, ఒరిజినల్ లింక్ దస్తావేజుల విషయంలోగానీ బ్యాంక్ లోన్ మంజూరి విషయంలోగానీ ఎవరికైనా ఏలాంటి హక్కులు, ఆక్షేపణలు ఉన్నచో, సంబంధిత ఒరిజినల్ ఆధారాలతో (7) దినములలోగా నా కార్యాలయంలో సంప్రదించగలరు. గడువు తర్వాత నా క్లయింట్ బ్యాంక్ సంబంధిత డాక్యుమెంట్ యొక్క నకలు కాపీలతో పై ఆస్తిపైన లోన్ మంజూరు చేయుదురు. తదుపరి ఎవరి ఆక్షేపణలు చెల్లనేరవు.

సం/- కె. సాయి నారాయణ,
అడ్వకేట్, సిద్దిపేట,
Cell: 9848319114.

CHANGE OF NAME

I, **Yenishety Shree Rammulu** S/o. Yenishety Shiva Koti, R/o. H.No. 10-99, Shenkar Nagar, Gajwel Town, Gajwel (M), Siddipet Dist., T.S. Actual my name is **Yenishety Shree Rammulu S/o. Yenishety Shiva Koti.** In Aadhar Card my name is entered as Yenishety Shree Rammulu S/o. Yenishety Shiva Koti. In PAN Card Yenishety Shree Rammulu S/o. Shiva Koti Yenishety. In SSC Memo Yeneshetti Sriramulu S/o. Shivakoti. In Passport Yeneshetty Sriramulu S/o. Shivakoti Yeneshetty. Both names are belongs to one and same person only.